


ఈకాలం
THE HONEST TELUGU DAILY




సోమవారం 16-03-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :137 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

# మైనార్టీల సంక్షేమం, 4 శాతం రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తాం

- రంజాన్ కేవలం పండుగ కాదని, ఆత్మ శుద్ధి చేసుకునే సమయం ఇది
- ఎల్బీ స్టేడియంలో ముస్లింలకు ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

ఈ సర్కార్ మీకు అండగా ఉంటుందని స్పష్టీకరణ



తమ ప్రభుత్వం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో మైనార్టీలకు సింహాభాగం ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సమాజంలో సఖ్యత, సోదర భావం పరిఢవిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోదరుడిని మనమంతా కలిసి హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తాం అని పిలుపునిచ్చారు. రంజాన్ కేవలం పండుగ కాదని, ఆత్మ శుద్ధి చేసుకునే సమయం ఇది అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు సంతోషం గా ఉందని అన్నారు. సోదరభావం తీసుకువచ్చి మతసామరస్యం తో కలిసి మెలిసి ఉండాలని ఇప్పటికే ప్రభుత్వం ముస్లిం లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమం లో మైనార్టీ కు సింహ భాగం ప్రాదాన్యత ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# మోగిన నగారా

**4 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో పోలింగ్ తేదీలను ప్రకటించిన ఈసీ**

- మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- 30న గెజిట్ నోటిఫికేషన్ విడుదల




దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్కుమార్, కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## పుట్టా మహేశ పై చర్యలకు చంద్రబాబు సిద్ధం



- డ్రగ్స్ కేసు ఆరోపణలపై పార్టీ అధిష్టానం సీరియస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుట్టా మహేశ్కు ఆదేశం
- వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాస్ కు చంద్రబాబు సూచన

డ్రగ్స్ కేసులో తన పేరు వినిపించిన నేపథ్యంలో పుట్టా మహేశ్పై వచ్చిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్గా తీసుకున్నారు.

## ఈ నెల 22న రైతు భరోసా నిధుల విడుదల

- సిద్దిపేట జిల్లా నర్మెట్టలో పాల్గొంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- నిధులను రైతులకు అధికారికంగా విడుదల చేయనున్న సీఎం



తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నికల వాగ్దానం లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' పథకం నిధులను ఈ నెల 22వ తేదీన విడుదల చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తొలి విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ కానుంది.

## ఘనంగా మహిళల హాకీ వరల్డ్ పోటీలు



తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుక ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ 8న ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన ఘనత హైదరాబాద్‌కు ఉందని, భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు కూడా వేదికగా మార్చాలని ఆకాంక్షించారు. ఒలింపిక్స్‌లోని ప్రతి క్రీడలో పతకాలు దక్కేలా తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు.

## పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్

విడుదల చేసిన నిధులు రూ.1508 కోట్లు
ఏపీ వినతికి స్పందించిన కేంద్రం



ఆంధ్రప్రదేశ్కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు కీలక చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించడం,సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, కేంద్రంతో సమన్వయం పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాజెక్టు పురోగతిపై సమీకలు తరచుగా నిర్వహించారు.


## బాధ్యతాయుత నాయకత్వానికి సిద్ధం

- విమర్శలను ఫీడ్ బ్యాక్ గా స్వీకరిస్తానన్న మంత్రి
- పిల్లలకు నాణ్యమైన
- ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఆశయాలకు మంత్రి నారా లోకేష్



రాజకీయాల్లో వచ్చే విమర్శలను ఫీడ్బ్యాక్గా స్వీకరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బాధ్యతాయుత నాయకత్వం అంటే ప్రజల సమస్యలను వినడం, వాటికి సరైన పరిష్కారాలు చూపడం అని ఆయన అన్నారు.

## మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్



మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్ చేసి సీఎం రేవంత్‌రెడ్డి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పీఆర్సీ రిపోర్టు వస్తే ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందన్న కారణంతో దానిని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని విద్యాకమిషన్ రిపోర్టులో ఉందన్నారు. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తయారు చేసిన నివేదిక అని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్ల నిధులుంటాయిగానీ, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చేందుకు రూ.10 వేల కోట్లు లేవా? అని ప్రశ్నించారు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక భాగంగా పంచాయతీ పరిశుద్ధ కార్మికుల ను సన్మానం..



అంతాపూర్ గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక భాగంగా పంచాయతీ పరిశుద్ధ కార్మికులు ను సన్మానం చేసిన సర్పంచ్ యంగ్ డైనమిక్ లీడర్ దత్తు, వార్డు ఒకటవ వార్డ్, సభ్యులు మారుతి, గంగారాం పటేల్, చందర్ మహారాజ్, గ్రామా ఈ సదర్స్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది, నిపరిశుభ్రంగా మరీ స్వచ్ఛత ఉంచడం లో కార్మికులు ఎల్లప్పుడూ ముందు ఉంటారు అని సంతోషం వ్యక్తం చేశారు.

## ఆర్డీవో కార్యాలయంతోపాటు

- మండల స్థాయిలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం
- తాత్కాలికంగా వాయిదా జిల్లాలో జనాభా గణన 2027 విధులలో అధికారులు కలెక్టర్ ప్రతిమా సింగ్



జిల్లాలో జనాభా గణన-2027 సమర్థంగా నిర్వహించేందుకు వారికి కేటాయించిన విధులలో అధికారులు నిమగ్నమై ఉన్నందున 16-03-2026 సోమవారం కలెక్టరేట్ కార్యాలయంతో పాటు మండల స్థాయిలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో ఘనంగా ఇఫ్తార్ విందు: హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ శెట్కార్



జగ్గారెడ్డి మా అందరి అభిమాన లీడర్- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
జగ్గన్న మానవత్వం ఉన్న మనిషి- ఉత్తమ్ కుమార్ రెడ్డి ముస్లిం సోదరులకు నా శుభాకంక్షలు- దామోదర్ రాజనర్సింహ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ షెట్కార్ జగ్గారెడ్డి లు సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ మైనార్టీ సోదరుల తదితరులు పాల్గొన్నారు

## మేధాపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక



ఝరాసంగం మండలం మేధాపల్లి గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉప సర్పంచ్ మజార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సోదరభావాన్ని చాటుకున్నారు. కులమతాలకు అతీతంగా గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి హిందూ, ఇతర సామాజిక వర్గాల వారు ఈ విందులో పాల్గొన్నారు.ఉపవాస దీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామం సుభిక్షంగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.గ్రామ ఉప సర్పంచ్ మజార్ స్వయంగా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అతిథులందరికీ రంజాన్ పలహారాలు మరియు విందు భోజనాన్ని వడ్డించారు.

**కార్యక్రమ వివరణ:**

?సాయంత్రం ఉపవాస విరమణ సమయంలో మసీదు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ విందులో గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మజార్ మాట్లాడుతూ పండుగలు మన మధ్య ప్రేమను, ఐకమత్యాన్ని పెంచుతాయని, మేధాపల్లి గ్రామం ఎప్పుడూ ఇలాగే కలిసికట్టుగా ఉండాలని ఆకాంక్షించారు.గ్రామస్తులు అందరూ ఒకే చోట కూర్చుని విందును ఆరగించడం చూస్తుంటే గ్రామంలో ఉన్న మత సామరస్యం ప్రతిబింబించిందని పలువురు ప్రశంసించారు.కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిలాష్ రెడ్డి యూవ నాయకులు ఖైరోద్దీన్ ముజీబ్ అబ్దుల్ రెహమాన్ రియాజ్ పటేల్ చోటు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ వినియోగానికి కొరత లేదు

గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం పరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని ఎఫర్ట్స్ పెట్టి సమస్య లేకుండా ప్రయత్నం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి, వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా విషయంలో పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ మార్గాలవైపు కూడా దృష్టి సారించి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్నాయుడులు అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సరఫరా అంతరాయం లేదు గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్న చర్చించారు. దీనిలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పరంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించి ప్రజల్ని ఆందోళనకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే అంశంపైనా ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఈనెల 12 నాటికి ఎల్పీజీ నిల్వలు 17,962 మెట్రిక్ టన్నులు ఉంది. ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా సరఫరా అంతరాయం లేదని అధికారులు వివరించారు.అందరూ సహకరించాలి-మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, అందరూ సహకరించాలని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆందోళనతో ఎక్కువమంది గ్యాస్ సిలిండర్లు బుక్ చేస్తున్నారు. కుటుంబ అవసరాలకు ఏమాత్రం లోటు లేకుండా చేయడానికే మా తొలి ప్రాధాన్యమన్నారు. పైప్డ్ గ్యాస్ కంపెనీలతోనూ సమావేశమవుతాం. సిలిండర్ బుకింగ్ ఆన్లైన్లోనే ఉండాలని స్పష్టం చేశాం. సిలిండర్ కావాలంటే ఓటీపీ ఉంటేనే ఇస్తారు. బ్లాక్మర్కెటింగ్కు తరలిపోకుండా ఓటీపీ పద్ధతిలోనే సిలిండర్ ఇస్తారు. బ్లాక్ మార్కెటింగ్కు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్యాస్ కొరత తలెత్తదు : ఎంపీ కేశినేని శివనాథ్గ్యాస్ సిలిండర్ల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. గృహ వినియోగానికి గ్యాస్ సిలిండర్ల కొరత లేదని ఆయన తెలిపారు. బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేశినేని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. దేశంలో గృహ వినియోగానికి ఎక్కడా కూడా గ్యాస్ కొరత తలెత్తదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

# గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు

హైదరాబాద్ నగరం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి హాకీ స్టేడియం వేదికగా నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు క్రీడా ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి. మార్చి 8న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులు, ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభ వేడుకలు తెలంగాణ సంస్కృతి, క్రీడా ఉత్సాహం కలగలిపిన ఒక విశేషమైన క్షణంగా నిలిచాయి.ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ ఈ క్వాలిఫయింగ్ పోటీలు ప్రపంచ హాకీ క్యాలెండర్లో ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. ఆగస్టు 14 నుంచి 30 వరకు నెథర్లండ్స్ మరియు బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో భారత్తో పాటు ఆస్ట్రియా, ఇంగ్లాండ్, ఇటలీ, కొరియా, స్కాట్లాండ్, ఉరుగ్వే వేల్స్ వంటి దేశాల జట్లు పాల్గొన్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రపంచంలోని విభిన్న దేశాల ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అత్యంత శ్రద్ధతో పని చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఆధునిక ఆస్ట్రోటర్ఫ్ ఏర్పాటు చేశారు. స్టేడియం పరిసరాలను అంతర్జాతీయ మ్యాచ్లకు అనువుగా అభివృద్ధి చేసి, ప్రేక్షకులకు ఉత్తమ వీక్షణ అనుభూతి కలిగించేలా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విదేశీ జట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, వసతి, రవాణా, వైద్య సేవలు వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి జట్టుకు ప్రత్యేక లైసన్ ఆఫీసర్లను నియమించి వారి అవసరాలను సమన్వయం చేశారు. హాకీ ఇండియా ప్రతినిధులతో కలిసి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పోటీల నిర్వహణను విజయవంతం చేశారు. హైదరాబాదు విచ్చేసిన క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు, అధికారులు తెలంగాణ ఆతిథ్యంపై ప్రశంసలు కురిపించారు. నగర ప్రజల ఆత్మీయత, నిర్వహణలో చూపిన నిబద్ధత తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు. ఉత్సాహంగా పాల్గొన్న రాష్ట్ర నాయకత్వం ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించింది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ భారత క్రికెటర్ మరియు ప్రజాప్రతినిధి మహమ్మద్ అజహరుద్దీన్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పెద్ద సంఖ్యలో ఈ పోటీలను వీక్షించారు.ప్రత్యేక ముఖ్య కార్యదర్శులు జయేశ్ రంజన్, సవ్యసాచి ఘోష్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సంస్థల సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ డీజీపీ శివధర్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థల పర్సనల్ ఆఫీసర్ భార్గవ్ పాత్రో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన తదితరులు హాజరయ్యారు. క్రీడా ప్రముఖులా ఆదరణ ఈ పోటీలకు పలువురు ప్రముఖ క్రీడాకారులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ట్రిపుల్ ఒలింపియన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ముకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు. తెలంగాణకు చెందిన మహిళా క్రీడాకారిణులు నిధి కుల్లర్, ఎండల సౌందర్య, అర్జున అవార్డు గ్రహీతలు ఇషా సింగ్, దీప్తి జీవన్ జీ, అథ్లెట్ సత్తి గీత వంటి క్రీడా ప్రముఖులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు మాజీ హాకీ క్రీడాకారులు కూడా స్టేడియానికి విచ్చేసి మ్యాచ్లను వీక్షించారు. ప్రేక్షకులతో కళకళలాడిన స్టేడియం ఈ పోటీలకు ప్రేక్షకుల స్పందన విశేషంగా కనిపించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చేపట్టిన విస్తృత ప్రచారం వల్ల యువత పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలి వచ్చారు. హాకీ మ్యాచ్లకు టికెట్లు పెద్ద ఎత్తున అమ్ముడుపోవడం ఈ క్రీడకు ఉన్న ఆదరణను తెలియజేసింది. ఆన్లైన్ టికెట్ వ్యవస్థ ద్వారా ప్రేక్షకులు సులభంగా టికెట్లు కొనుగోలు చేసి మ్యాచ్లను వీక్షించారు. మ్యాచ్ల మధ్య విరామ సమయంలో నిర్వహించిన లేజర్ షో, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దీంతో స్టేడియం మొత్తం ఒక క్రీడా ఉత్సవంలా మారింది.తెలంగాణ క్రీడా రంగానికి కొత్త మైలురాయి ఈ పోటీల విజయవంతమైన నిర్వహణకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి నేతృత్వంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, హాకీ ఇండియా ప్రతినిధులు మరియు అంతర్జాతీయ హాకీ సమాఖ్య అయిన ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఫిఎచ్) మధ్య ఉన్న సమన్వయం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గచ్చిబౌలిలో జరిగిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్రం క్రీడల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తోందో ప్రపంచానికి తెలిసింది. క్రీడాకారుల ప్రతిభ, ప్రేక్షకుల ఉత్సాహం, ప్రభుత్వ సహకారంకలిసి ఈ పోటీలను ఒక విశేషమైన క్రీడా పండుగగా మార్చాయి. భవిష్యత్తులో కూడా ఇటువంటి అంతర్జాతీయ పోటీలు హైదరాబాద్ లో మరింతగా నిర్వహించబడాలని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.

# మెట్ల దారిన.. మొక్కుల దేవుని చెంతకు!

పాల్వంచ లో ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీనివాసగిరి భక్తుల కోలాహలంతో నిండిపోయింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన తిరుకళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. కొండపై వేద పండితుల మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుక అత్యంత వైభవంగా సాగింది. ఈ పుణ్యకార్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య మాధురితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శాఖల ఈ వేడుకలో అందరినీ ఆకట్టుకున్న ప్రధానాంశం మంత్రి పొంగులేటి దంపతుల రాక కాగా, ఆయన సామాన్యుడిలా భక్తుల 1,600 మెట్లను కాలినడకన ఎక్కుతూ గిరిశిఖరానికి చేరుకున్నారు. దారి పొడవునా గోవింద నామస్మరణ చేస్తూ, తనను పలకరించిన భక్తులకు చిరునవ్వుతో సమాధానమిస్తూ ముందుకు సాగారు. దేవుని దగ్గర అందరూ సమానమే అని ఆయన చాటిచెప్పారు.లోక కల్యాణం కోసం 'సిరి' కల్యాణం..ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. స్వామివారికి మంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. పండితులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.పర్యాటక ప్రాంతంగా శ్రీనివాసగిరి..దర్శనం తర్వాత మంత్రి మాట్లాడుతూ.. “ప్రకృతి ఒడిలో ఉన్న శ్రీనివాసగిరిని దర్శించుకోవడం నా అదృష్టం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ క్షేత్రాన్ని గొప్ప 'ఎకో టూరిజం' (ప్రకృతి పర్యాటక కేంద్రంగా



తీర్చిదిద్దుతాం. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం” అని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

– ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలు
– నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్,హౌస్ బూజూర్గు గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి,కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# లిల్లీపుట్ పాఠశాల వార్షికోత్సవం

ఆర్మూర్ మండలంలోని లిల్లీపుట్ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం మీనాక్షి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా విద్యాధికారి అయినటువంటి పి. అశోక్ సార్ మరియు నూతనంగా ఎన్నికైనటువంటి ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనెల లహరి – రఘు హాజరు కావడం జరిగింది. జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులను ఉద్దేశించి జిల్లా విద్యాధికారి తమ సందేశంలో చదివంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా మానసిక ఉల్లాసం కలిగించే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చదువులో భాగమేనని, ఈ పోటీ ప్రపంచంలో ముందుకెళ్లాలంటే చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని విద్యార్థులను ఆశీర్వదించి యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది.మన జిల్లా విద్యాధికారి అయినటువంటి అశోక్ విద్యార్థి దశ నుండి నైతిక విలువలు పెంపొందించుకొని, క్రమశిక్షణతో జీవితాన్ని మలచుకోవాలని చదివంటే కేవలం ఉపాధ్యాయుడు పాత్రనే కాకుండా కుటుంబ బాధ్యత కూడా ఉంటుందని పేర్కొన్నారు.ఆర్మూర్ మున్సిపల్ చైర్మెన్ గోనెల లహరి– రఘు ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయని వారు ప్రదర్శించిన నృత్యం ఎంతో బాగుందని, వారికి నృత్యం నేర్పించిన ఉపాధ్యాయులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల యాజమాన్యాన్ని కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ప్రోత్సహించారు.ఈ





కార్యక్రమంలో జై జవాన్ జై కిసాన్ ఆధారంగా రైతు గురించి జీవితం మరియు మనల్ని అందరినీ రక్షిస్తున్నటువంటి సైనికుడి జీవితం ఎలా ఉంటుందో ప్రదర్శించడం జరిగింది. అలాగే వివిధ రాష్ట్రాలకు సంబంధించిన నృత్యాలను మరియు దేశభక్తిని చాటి చెప్పే ప్రదర్శనలను చేశారు.గ్రామీణ వాతావరణాన్ని చూపించే జానపద గేయాలను, మనల్ని మనం సంరక్షించుకోవడానికి ఉపయోగపడే టైక్వాండో కూడా విద్యార్థిని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీడ్ చైర్మన్ సుస్మేందర్ మరియు వరలక్ష్మి కూడా హాజరు కావడం జరిగింది. వారు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నందుకు మరియు విద్యార్థులకు డాన్స్ లో శిక్షణ ఇచ్చినందుకు డి 20 జీవ మాస్టర్ను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించినటువంటి విద్యార్థులను, తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను యాజమాన్యం అభినందించడం జరిగింది.

# పారిశుధ్య, పంచాయతీ సిబ్బందికి శాలువాలతో సన్మానం

శానిటేషన్ కిట్, రెండు జతల బట్టలు, కండువాలు, కూరగాయలు, చేతి గ్లౌజులు, మాస్క్, పండ్లు అందజేత



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య పనులను సమర్థవంతంగా చేస్తున్న పారిశుధ్య సిబ్బందిని, పంచాయితీ సిబ్బందిని ఏ.ఎన్.ఎం లు ఆశా వర్కర్ల సమక్షంలో హెల్త్ చెకప్ నిర్వహించారు. శానిటేషన్ కిట్, రెండు జతల బట్టలు, కండువాలు, కూరగాయలు, చేతి గ్లౌజులు, మాస్క్, బెల్లం, కొబ్బరి నూనె, పండ్లు ప్రతి ఒక్కరికి ఇచ్చి పంచాయతీ పాలక వర్గ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పసుమర్తి కుసుమాంబ, ఏ.ఎన్.ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస గిరి(గుట్ట) శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి సారె చీరె పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

శ్రీనివాస గిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం(గుట్ట) పై జరుగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం జరిగిన శ్రీవారి కళ్యాణానికి పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి చీరె – సారె, పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ, తలంబ్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కాల్వ భాస్కర్ రావు, కనగాల రాంబాబు, బేతంశెట్టి వెంకట్, బట్టు మంజుల, రామారావు, చారి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాస గిరి



గుట్ట కింద కొత్వాల పూజలు
శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా శ్రీనివాస గిరి( గుట్ట) క్రింద

పాదాల మండపం వద్ద జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జమ్ముల సీతారాం రెడ్డి శాలువతో కొత్వాల ను సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదానం కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించినా మంత్రి సీతక్క



ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి రాజు తమ్ముని వివాహం సందర్భంగా నూతన వధూవరుల గృహానికి విచ్చేసిన మంత్రి సీతక్క వధూవరులకు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఆత్మకూరు మండలంలో ఆత్మకూరు మేజర్ మపంచాయతీలో కాంగ్రెస్ పార్టీని ఎల్లవేళలా కాపాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేస్తున్న పర్వతగిరి మహేశ్వరి రాజు కుటుంబానికి ఎప్పుడూ నేను అండగా ఉంటానని కార్యకర్తలకు మరియు రాజు కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చిలేపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు: పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్

– మాజీ ఎంపీటీసీ మహమ్మద్ హఫీజ్ భాయ్ ఆధ్వర్యంలో నిర్వహణ







: ఝరాసంగం మండలం చిలేపల్లి గ్రామంలో ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మాజీ ఎంపీటీసీ మహమ్మద్ హఫీజ్ భాయ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ విచ్చేసి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సోదరభావం మరియు మత సామరస్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన కొనియాడారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో ఎంపీ గారితో పాటు రాష్ట్ర స్థాయి పదవుల్లో ఉన్న ముఖ్య నేతలు మరియు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు:ఎన్. గిరిధర్ రెడ్డి: తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్.ఎండి. మోబిన్ భాయ్: తెలంగాణ రాష్ట్ర టీజీ ఐడిసి చైర్మన్.ఉజ్వల్ రెడ్డి: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మాజీ టిజిఐడిసి చైర్మన్ ఎండీ తన్వీర్ భాయ్ హనుమంతరావు పాటిల్: ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.కే. భాస్కర్ రెడ్డి: న్యాల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.కార్యక్రమ నిర్వాహకులు మహమ్మద్ హఫీజ్ భాయ్ మాట్లాడుతూ, తమ పిలుపు మేరకు విచ్చేసిన ఎంపీ గారికి మరియు ఇతర చైర్మన్లకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ముస్లిం పెద్దలు, యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ విందును విజయవంతం చేశారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

జహీరాబాద్ మండలంలోని మధునాయక్ తండాలో ఆదివారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా



లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.అనంతరం గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ చందర్ పవార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు జుబేర్ పటేల్, భీమ్ సింగ్ పవార్, విఠల్ పవార్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నరకప్రాయంగా జహీరాబాద్ అల్గోల్ రహదారి : అధికారుల నిర్లక్ష్యంపై శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం

జహీరాబాద్ నియోజకవర్గం నుండి అల్గోల్ వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం మృత్యుపాశంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ కీలక రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి, ప్రయాణికులకు చుక్కలు చూపిస్తోంది. గత కొంతకాలంగా ఈ రోడ్డు అధ్వాన్నస్థితికి చేరుకున్నా, సంబంధిత శాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల తీరుపై శ్రీనివాస్ రెడ్డి అసహనం:ఈ రహదారి దుస్థితిని గమనించిన స్థానిక నేత శ్రీనివాస్ రెడ్డి, గతంలోనే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్వయంగా వినతిపత్రాలు అందజేసి, రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. అధికారులను ఎన్నిసార్లు ప్రశ్నించినా, కేవలం సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో పనులు మొదలుపెట్టడం లేదని ఆయన



మండిపడ్డారు.ప్రమాదాల పొంచి ఉన్న భయం:"ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీ గుంతల వల్ల ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ దారిలో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారింది" అని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే చర్యలు తీసుకోవాలి:ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఇకనైనా మొద్దునిద్ర వీడి, తక్షణమే నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# 200 యూనిట్ల ఉచిత విద్యుత్ను నాయీ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలి

**– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం పిలుపు**

ఆంధ్ర రాష్ట్రంలో శ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల పాలనలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఇందులో భాగంగానే సెలూన్ షాపులకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్ను 200 యూనిట్లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. ఆదివారం కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో లో విస్తృతంగా పర్యటించారు నందిగామ పట్టణంలో సెలూన్ షాపులను సందర్శించి 200 యూనిట్లు ఉచితం విద్యుత్ అమలవుతున్న తీరును పరిశీలించారు ఈసందర్భంగా విలేకరులతో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతిపాలైందని చెప్పారు అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు ఇందులో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలు సైతం సంతృప్తిగా ఉన్నారని వెల్లడించారు 2026- 27 బడ్జెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. గత బడ్జెట్లో కన్నా ఈ ఏడాది నిధులు శాతం పెంచడం హర్షిణీయమన్నారు. వీటిని చూసి



ఓర్వలేక వైసీపీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతుందని చెప్పారు దీనికి తోడు దేవాలయాల పాలక మండళ్లలో నాయీ బ్రాహ్మణులకు ఒకరికి అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు అంతేకాకుండా దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రూ 25 వేలు వేతనం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి కి ఆదరణ 3 కింద అధునాతన పరికరాలను త్వరలో అందించనుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు రాష్ట్రంలో సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బీసీల రక్షణకు కూటమి ప్రభుత్వం రక్షణ చట్టం తీసుకురానుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సురవరపు నాగరాజు నందిగామ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాయల శ్రీనివాసరావు బట్లూరి రమేష్ దాసు జయరాం వినుకొల్లు నరసింహారావు మానుగోటి శివ ఎం వెంకట్రావు తదితర నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఆలూర్ లో ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం

**– అమర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆర్మూర్**



ఆలూర్ మండల కేంద్రంలో ఆదివారం అమర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని అత్యంత ఘనంగా గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో బిపి, షుగర్ పరీక్షలతో పాటు ఆర్థోపెడిక్ సమస్యలు, స్త్రీల ఆరోగ్య సమస్యల కొరకు డి జి ఓ మరియు ఫిజియోథెరపీ వైద్య సేవలను నిపుణులైన డాక్టర్లు అందించారు. వచ్చిన రోగులందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి, తగిన మందులను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముక్కెర విజయ్, ఉప సర్పంచ్ ఏలేటి పద్మ మోహన్,వార్డు సభ్యులు,'మా ఊరు' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గాండ్ల రామచందర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్, సభ్యులు డాక్టర్ శైలజ, డాక్టర్ వినయ్, గంగాధర్, బబ్లు మరియు హాస్పిటల్ సిబ్బంది హాజరయ్యారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన అమర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ అమర్ డాక్టర్ శైలజ డాక్టర్ వినయ్ డాక్టర్ అరుణ్ లకు గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు,నాయకులు శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు.

# గోవింద్పూర్లో తీవ్ర నీటి ఎద్దడి - నరకప్రాయంగా మారిన రహదారులు గోవింద్పూర్ (వార్డ్ నెంబర్ 2):

జహీరాబాద్ మండలంలోని గోవింద్పూర్ గ్రామం వార్డ్ నెంబర్ 2లో గత 20 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గ్రామంలో పైప్లైన్ పనుల కోసం గుంతలు తవ్వి, పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేయడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యమైన సమస్యలు ఇవే:నీటి సరఫరా బంద్: గత మూడు వారాలుగా నల్లాలు రాకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం



దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.మసీదు ముందు అస్తవ్యస్తం: పవిత్ర రంజాన్ మాసం నడుస్తున్న తరుణంలో, జామియా మస్జిద్ ముందే పైప్లైన్ కోసం పెద్ద పెద్ద గుంతలు తవ్వి వదిలేశారు. దీనివల్ల నమాజుకు వెళ్లే ముస్లిం సోదరులకు, వచ్చే పోయే ప్రయాణికులకు రాకపోకలు నరకప్రాయంగా మారాయి.అసంపూర్తి పనులు: పైప్లైన్ వేయడానికి రోడ్డును తవ్వారు కానీ, పనులు పూర్తి చేయకపోవడం వల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు నడవడానికి కూడా వీలు లేకుండా పోయింది.ప్రజల డిమాండ్:పవిత్ర రంజాన్ నెలలో ఇటు తాగునీరు లేక, అటు రోడ్లు సరిగ్గా లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు వెంటనే గమనించాలి. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ మరియు అధికారులు స్పందించి, తక్షణమే పైప్లైన్ పనులు పూర్తి చేసి, తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని వార్డ్ నెంబర్ 2 ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# కందికట్కూర్ గ్రామ పాఠశాలలో విజయవంతంగా హరిత హారం మొక్కలు నాటిన వ్యవసాయ విద్యార్థులు...



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని పొలాస, జగిత్యాల వ్యవసాయ కళాశాలకు చెందిన బిఎస్సి (వ్యవసాయం) చివరి సంవత్సరం విద్యార్థులు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ సమన్వయంతో నిర్వహించారు,రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్ లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు, మొక్కల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు,విద్యార్థులు మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచిస్తూ అవగాహన కల్పించారు, భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు మరియు వ్యవసాయ విద్యార్థులు బి. మేఘన, ఎమ్. వర్ష, పి. శ్రావ్య, పి. స్పందన, వై. రమ్య, తదితరులు పాల్గొన్నారు...

# చిలపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

ఝరాసంగం మండలం చిలపల్లి గ్రామంలో ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మాజీ ఎంపీటీసీ ఆఫిజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగ జరుపుకోవడం ద్వారా ఈ వేడుక గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది.?ముఖ్య అతిథులు గా పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ పాల్గొనడం జరిగింది. ?ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, హనుమంతరావు పటేల్ మరియు చిలపల్లి సర్పంచ్ మాలరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు పార్టీ ముఖ్య నాయకులు విచ్చేశారు. వారితో పాటు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి ప్రముఖులు పాల్గొన్నారు. మరియు ఇతర ప్రజా ప్రతినిధులు.?పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు.సాయంత్రం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులతో కలిసి నాయకులు ఇఫ్తార్ విందులో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి చిహ్నమని కొనియాడారు. మాజీ ఎంపీటీసీ ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ అందరినీ ఏకం చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.రాజకీయాలకు అతీతంగా, కేవలం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ విందులో వందలాది మంది పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జువాజీ రామ్మూర్తిని పరామర్శించి ధైర్యం నింపిన మడే పూర్ణిమ-బిక్షపతి దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామంలో నివాసం ఉంటున్న జువాజీ రామ్మూర్తి ఇటీవల కాలికి గాయం కావడంతో ఇన్ఫెక్షన్ కారణంగా కాలును మోకాలు వరకు తొలగించడం జరిగింది. దీనితో వారు వారి కుటుంబ సభ్యుల ను ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ మరియు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి జువాజి రామ్మూర్తిని ఆదివారం నాడు పరామర్శించి వారికి వారి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు రామ్మూర్తి సతీమణి సొంత గ్రామమైన ములుగు జిల్లా మంగపేట మండలం నర్సాయిగూడెం మహిళ అందరితో కలిసి వచ్చిన పూర్ణిమ ఈ సందర్భంగా తాము ఎప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగిస్తున్న వీరి కుటుంబం అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామానికి చాలా బాధగా ఉందని కృత్రిమంగా కాలు ఏర్పాటు చేయడం విషయంలో ప్రభుత్వంతో ఆర్థిక సాయం అందించడంలో తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా మడే పూర్ణిమ తెలియజేశారు.

# ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ మరియు టెక్నాలజీ టెక్నాలజీ శ్రీ. సి. దామోదర్ రాజనర్సింహ మంత్రివర్యులు ఆశీస్సులతో

.ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ప్రతిష్టాత్మకమైన పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం డీపీఆర్ లను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండుగ లోపు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేయాలని మంత్రులు లక్ష్యంగా నిర్దేశించారు. సింగూరు ప్రాజెక్టు కాలువల లైనింగ్ పనులను జూన్ 26 లోగా పూర్తి చేసి, జూలై నెలాఖరు నాటికి రైతుల పొలాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రాజెక్టు పరిరక్షణతో పాటు సుందరీకరణ పనులపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు దామోదర్ రాజనర్సింహ.. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి అధికారులను కోరారు. ఆందోల్ నియోజకవర్గంలోని చిన్న నీటి ప్రాజెక్టులు.. చెరువుల పునరుద్ధరణ పనుల టెండర్లను త్వరగా ముగించి ఈ సీజన్లోనే రైతులకు నీరు అందించాలని స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఈఎన్సీలు రమేష్ బాబు, శ్రీనివాస్ తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.తెలంగాణ వ్యవసాయ





రంగానికి సింగూరు ప్రాజెక్టు కీలకమని.. ఏటా పెరుగుతున్న నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రిడ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. డ్యామ్ సేఫ్టీ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని.. పనుల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను అప్రమత్తం చేశారు. సకాలంలో పనులు పూర్తి చేయడంలో విఫలమైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా ఇరిగేషన్ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేయాలని మంత్రులు. కోరారు

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149